STATE COUNCIL OF EDUCATIONAL RESEARCH AND TRAINING

TELANGANA, HYDERABAD

ACADEMIC YEAR 2020-21

Name-

LEVEL -2

Class : 4వ తరగతి Medium : తెలుగు Subject : గణితం

Unit : 1 Topic / Concept : వివిధ వస్తువులు - వేర్వేరు ఆకారాలు Worksheet No. : 3

I. సాధించాల్సిన సామర్థ్యాలు - అభ్యసన ఫలితాలు

1. త్రిమితీయ వస్తువుల యొక్క ముఖాలను గుర్తించగలరు, తెలుపగలరు.
2. త్రిమితీయ వస్తువులకు వల రూపాన్ని గుర్తించగలరు. వల రూపంలోని ముఖాలను గుర్తించగలరు.

II. భావనల అవగాహన / కృత్యము / మాదిరి సమస్య

- సబ్బు పెట్టెకు ఎన్ని మూలలు ఉన్నాయి.?
- సబ్బు పెట్టె ఎన్ని అంచులు కలిగి ఉంది?
- సబ్బు పెట్టె ఆకారంలో గల వస్తువులకు ఎన్ని ముఖాల ఉంటాయి? పై వాటి గురించి తెలుసుకుందాం.

1. ఒక సబ్బు పెట్టెను కాగితంపై ఉంచి దాని ముఖాల అంచు వెంబడి పెన్సిల్‌తో గీయండి. ఏర్పడే ఆకారాలను గమనిద్దాం.



ఒక వైపు నుండి గీసినప్పుడు రెండవైపు నుండి గీసినప్పుడు

ఇలాగే మిగతా వైపుల నుండి మీరు ప్రయత్నించండి.

పై విధంగా పెన్సిల్‌తో అంచుల వెంబడి అన్ని వైపుల గీసినప్పుడు గమనించినట్లయితే మనకు 6 ముఖలు అగుపిస్తాయి. ఈ ఆకారాలన్నీ ఒకే విధంగా ఉన్నాయా?

లేదు ఈ ఆకారాలు వేర్వేరుగా ఉన్నాయి.

2. సబ్బు పెట్టెను అంచుల వెంబడి తెరిచినట్లయితే కింది రూపాన్ని కలిగి ఉంటుంది.

సబ్బు పెట్టె



దీన్నె సబ్బె పెట్టె యొక్క 'వల రూపం' అంటారు.

పై వల రూపంలో ఎన్ని ముఖాలు ఏర్పడ్డాయి. అన్ని ముఖాలు ఒకే విధంగా ఉన్నాయా?

సూచన : పాఠ్యపుస్తకంలోని 5,6 పేజీలలో గల కృత్యాల ద్వారా త్రిమితీయ వస్తువుల వల రూపాలను అవగాహన చేసుకోండి.